638) బౌళి

ప॥ శరణు నే జొచ్చినది సరి నీవు మన్నించేది । యిరవైనగురుతుగా కిందు గూడపెట్టేవా ॥

చ॥ యెంగిలినోరు వెట్టుక యేమాటలాడినాను । సంగతిగా నవి నేడు సత్యమయ్యీనా ।
అంగనలమోహాము నాయంతరంగాన బెట్టుక । ముంగిటిఆచారాలు ముఖ్యమయ్యీనా ॥

చ॥ ఆసలు మెడగట్టుక అన్నియు జదివినాను । దోసములెల్లా మాని దొరనయ్యేనా ।
రోసాలు మదిబెట్టుక రోతమేను గడిగితే । వేసాలయ్యే తోచుగాక వేరేపుణ్య మున్నదా ॥

చ॥ ఘనసంసారము మోచి కర్మ మెంతసేసినాను । తను దా జన్మించినట్టితప్పు దీరీనా ।
యెనలేక శ్రీవేంకటేశ నన్ను నేలితివి । తనిసితి నిక నేను తమకించేనా ॥